# <u>పత్రికా ప్రకటన</u>

తేది:14.03.2023

ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రవిడియన్ & కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో "భారతీయ భాషలలో తార్కిక ఒప్పంద వ్యవస్థ" అనే అంశంపై మూడు రోజుల కార్యశాల (వర్క్‌షాపు)ను భారతీయ భాషా సమితి, విద్యామంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం వారి సౌజన్యంతో మంగళవారం ల్వింగిస్టిక్స్ విభాగం సెమినారు హాలులో ప్రారంభించారు.

ఈ కార్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... ఆచార్య అంబేద్కర్ గారితో ఇష్టాగోష్టి చేస్తున్నప్పుడు ఆయన ఒక విషయాన్ని నా ముందుంచారని.. దేశంలో నలుమూలలా ఎక్కడ చూసినా ఒక సెమినార్ లేదా కార్యశాలను నిర్వహించేటప్పుడు కేవలం ఒక భాష అనగా తెలుగు, కన్నడ, తమిళం, మళయాలం, తుళు లేదా కొన్ని నిర్దిష్ట అంశాలపైనే చర్చలు జరుగుతుందన్నారు. కాని ఒక ఫిలాసఫర్, సగీతంకు సంబంధించిన ఆచార్యులను, ఆర్కియాలజిస్ట్‌లు ఇంకా కొంత మంది వివిధ రంగాల నిష్ణాతులను పిలిపించారన్నారు. ఇది ఒక మల్టిడిసిప్లనరీ కార్యశాలగా విశేష ఖ్యాతిని అందిస్తుందని అని చెప్పారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన వర్శిటీ కులసచివులు డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... మిగిలిన అన్ని విశ్వవిద్యాలయాల కన్నా ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. భాష వేరు సాహిత్యం వేరని, రెండు ఒక్కటే అనుకుంటే పొరపాటు అవుతుందన్నారు. కాని మన విశ్వవిద్యాలయంలో భాషకు సంబంధించిన శాఖ పూర్తి అధ్యాపకులతో ఉండటం అలాగే అంతరించిపోతున్న భాషలను సంరక్షించే శాఖ మనకు అందుబాటులో ఉండటం మన అందరి అదృష్టం అన్నారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి ఇలాంటి సెమినార్ / కార్యశాలలో మొక్కుబడిగా పాల్గొనడం కాకుండా ఆచార్యులు చాలా కాలం ఎంతో శ్రమకోర్చి తయారు చేసుకున్న పేపర్‌ను కేవలం 20 నుండి 30 నిమిషాలలో అనంతమైన విషయ సంపదను మీకు చేర్చుతున్నందుకు మీరు ఎంతో శ్రద్ధతో విషయాలను గ్రహించి మీ భవిష్యత్తుకు ఉపయోగపడేలా చేసుకోవాలని సూచించారు.

కీలపకోపన్యాసకులు ఆచార్య శైలేంద్ర కుమార్ సింగ్, నార్త్ ఈస్ట్రన్ హిల్ విశ్వవిద్యాలయం, షిల్లాంగ్ వారు మాట్లాడుతూ.. మాతృభాష, మాతృభూమి, మాతృదేవతలను (తల్లి) పరిరక్షించుకోవాలని, అలాగే భారతదేశం అనగానే వివిధ సంస్కృతులకు విభిన్న ఆచారాలకు నెలవు అలాగే వివిధ భాషలు కలిగిన ఉపఖండ భూమిలో అన్ని భాషావైవిధ్యాలతో మనం మన యొక్క భాషలను సంరక్షించుకోవడం ఆవశ్యకమని అన్నారు.

శాఖాధ్యక్షులు ఆచార్య గణేషన్ అంబేద్కర్ మాట్లాడుతూ.. ఈ కార్యశాల కోసం 14 మంది రిసోర్స్ పర్సన్స్‌లను వివిధ ప్రాంతాల నుండి పిలిపించడం జరిగిందన్నారు. వీరందరూ భారతీయ భాషలలో తార్కిక ఒప్పంద వ్యవస్థపైన తమ యొక్క అనుభవాలను, వారు చేసిన విశేషమైన పరిశోధనలను విద్యార్థులతో పంచుకోనున్నారని అన్నారు.

కార్యశాల కో-ఆర్డినేటర్ మరియు ఇన్‌చార్జ్ పీఠాధిపతి ఆచార్య ఎం.సి.కేశవమూర్తి మాట్లాడుతూ.. భాషలలోని సారూప్యతను అంశాల వారీగా వివిధ రకాల విజ్ఞానులకు అనుసంధించి చూడటం కోసం ఈ కార్యశాల జరుపుతున్నారని అన్నారు.

కార్యశాల కోఆర్డినేటర్ డా.ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ.. భారతీయ భాషా సమితి, విద్యామంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యశాల యొక్క ప్రాముఖ్యతను పరిశోధక విద్యార్థులతో పంచుకున్నారు.

ఈ మధ్యకాలంలో విద్యామంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో ఒక కార్యశాల విశ్వవిద్యాలయంలో జరిగేందుకు ఎంతో కృషి చేసిన ద్రవిడియన్ & కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ శాఖాధ్యక్షులు ఆచార్య గణేషన్ అంబేద్కర్ మరియు కోఆర్డినేటర్స్ ఆచార్య ఎం.సి.కేశవమూర్తి, డా.ప్రసాద్ నాయక్‌ల కృషి శ్లాగించదినది.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


29.06.2009


WORKSHOP


WORKSHOP COORDINATORS
Prof. Ganesan Ambedkar
Dr. M.Prasad Naik


DRAVIDIAN AND COMPUTATIONAL LINGUISTICS
DRAVIDIAN UNIVERSITY
KUPPAM - 517426
BHARATIYA BHASHA SAMITI


AND COMPUTATIONAL LINGUISTICS
National workshop on


WORKSHOP COORDINATORS
Prof. Ganesan Ambedkar
Dr. M.Prasad Naik
Prof. M.C. Kesava Murty


Prof. V.I.SUBRAMONIAM


DEPARTMENT OF DRAVIDIAN AND COMPUTATIONAL LINGUISTICS
BHARATIYA BHASHA SAMITI

